## హత్యకేసును ఛేదించిన పోలీసులు

■ నిందితుల రిమాండ్

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 18 : జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుప్పాలపల్లికి చెందిన మహేశ్ మృతదేహం ఈనెల 15న ఇటీవల గ్రామచెరువులో లభ్యమైంది. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి, కేసును ఛేదించారు. సీఐ కృష్ణ, ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్ స్నేహితులు కుంచాపురం గొల్ల నర్సయ్య, నీలపు అలియాస్ నాయికపు రమేశ్‌తో కలిసి ఈ నెల 14న మద్యం తాగుతుండగా వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. దీంతో వారు చాట్ల మహేశ్‌ను కొట్టి చంపి, గ్రామచెరువులో పడేశారు. నిందితులు కుంచాపురం గొల్ల నర్సయ్య, నీలపు అలియాస్ నాయికపు రమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కేసును ఛేదించిన డిచ్‌పల్లి సీఐ కృష్ణ, ఎస్సై తిరుపతి, ఏఎస్సై సుశీల్‌కుమార్, కె.భూపతి, భూమేశ్వర్, రాములు, రాజేశ్వర్, సర్దార్, సతీశ్‌ను సీపీ కల్మేశ్వర్ అభినందించారు.

## రైతులకు రుణాల పంపిణీ

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 18: మండలంలోని కోనాసముందర్ పీఏసీఎస్‌లో బుధవారం స్వల్పకాలిక రుణాల చెక్కులను రైతులకు పంపిణీ చేశారు. రుణ మాఫీ అయిన రైతులకు తిరిగి స్వల్ప కాలిక పంట రుణాలు మంజూరు కాగా వాటిని చైర్మన్ సామ బాపురెడ్డి అందజేశారు. వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, పీఏసీఎస్ కార్యదర్శి రాజేశ్వర్ పాల్గొన్నారు.

**ప్రకటన**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ శ్రీ కన్నె బాలలక్ష్మీ భర్త కన్నె లింగం, గ్రామము: నల్లవెల్లి , మండలము ఇందల్‌వాయి, జిల్లా నిజామాబాద్ గారి యొక్క క్రింది షెడ్యూలు ఆస్తికి సంబంధించిన నిజామాబాద్ రూరల్ రిజిష్టార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన రిజిస్టర్డ్ విక్రయ పత్రము నెంబర్: 1584/2014, తేది.14:03:2014 నా క్లయింట్ యొక్క ఇల్లు కూలిపోయినప్పుడు ఇంట్లో భద్రపరిచిన డాక్యుమెంట్లు మొత్తం పోయినవి. ఇట్టి ఆస్తిపై ఏదైనా అభ్యంతరములుంటే మరియు ఈ డాక్యుమెంటు ఎవరికైన దొరికినచో ఈ క్రింది చిరునామలో (7) రోజులలో పూర్తి ఆధారముతో సంప్రదించగలరు మరియు డాక్యుమెంట్ దొరికినచో అందించగలరు లేని యెడల చట్టరిత్యా చర్య తీసుకొనబడును.

**షెడ్యూలు ఆస్తి వివరములు**

**రిజిస్టర్ సెల్‌డీడ్ డాక్యుమెంట్ నెం: 1584/2014**

ఒపెన్ ప్లాటు నెం: 24, పార్ట్ ఆఫ్ సర్వే నెంబర్ 620 మరియు 621 విస్తీర్ణము 124.00 చదరపు గజములు లేదా 103.67 చదరపు మీటర్లు, తిర్మన్‌పల్లి గ్రామశివారు హెమ్లెట్ గ్రామము ఇందల్‌వాయి గ్రామశివారు, మండలము డిచ్‌పల్లి, ప్రస్తుత ఇందల్‌వాయి, జిల్లా నిజామాబాద్.

**దీనికి హద్దులు:**

ఉత్తరం : ప్లాటు నెంబర్ : 23, దక్షిణం :ప్లాటు నెంబర్:25
తూర్పు : 15 ఫీట్ల రోడ్డు, పడమర : ప్లాట్ నెంబర్ 6

**నా క్లయింట్ సెల్ నెం: 8187058524**

**సం/- మహ్మద్ ఖాసీం, న్యాయవాది,**
**ఆఫీస్:** గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా, ఖిల్లా రోడ్,
**అడ్రస్:** ఇంటి నెం.1-3-40, పాటిగల్లి
పూలాంగ్, నిజామాబాద్, సెల్: 9440473584

**PUBLIC NOTICE**

General Public/Banks/Financial Institutions, are hereby informed that **Smt. Chatla Sravani W/o Ranjith Chatla,** Applicant/Intending Purchaser herein, have approached My client i.e **Union Bank of India, Hyd.Road (Br), Nizamabad**, for Sanction of Housing Loan, etc, offering below mentioned schedule of property as collateral security.
Further represented by My client that one of the vendor Sri. Bachu Sai Krishna, of M/s. SRI DURGA DEVELOPERS, (Regd.No.304 of 2018), has lost the Original Regd. Sale Deed No.2335/1997, on that lodged police complaint at P.S, Town-IV, Nizamabad, issued certificate on 11.08.2022, P.S, Town-IV, Nizamabad, stating that the original link document/s stated above is not traced out. Further the applicant/Intending Purchaser while obtaining the loan intend to offer the certified copy of the same, along with other documents to the **Union Bank of India, Hyd.Road (Br), Nizamabad.**
Therefore, call upon general public/financial institutions in particulars are hereby having any objections or having any charge or claim over the said property, they may be approach with relevant evidence/documents to the undersigned within **7 days** of this publication, if any objections raised thereafter will not entertained and My client will proceed with proposed housing loan by creating charge over the below mentioned property.

**SCHEDULE OF PROPERTY :**

All that the Open Plot No. 505, Ext.200.00 Sq.yds or 167.22 sq.mts, lies in Sy.No. 426, vide L.P No.8/97, Situated at Block No.1, Ward No.1, MARUTHI RAM REAL ESTATE, Bhavaninagar, Vinayaknagar, Nizamabad, With in the Municipal limits of Nizamabad.

**As Bounded by:**
North : 40'.0" Wide Road, South : Plot No.491,
East : Plot No.506 & West: Plot No.504.

**Sd/- E.JAYASIMHA**, Advocate
Vinayaknagar, Nizamabad.Cell:9490242033.



ఆర్మూర్‌లోని చేనేత కాలనీలో దుర్గామాత మండపం వద్ద ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



ఉప్లూర్‌లో అమ్మ వారి దారు శిల్పం..



ఆర్మూర్ హౌసింగ్‌బోర్డ్‌లో దుర్గామాతకు వివిధ రకాల కూరగాయలతో అలంకరణ

# మహాలక్ష్మీ నమోస్తుతే !

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 18 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు బుధవారం అమ్మవారిని మహాలక్ష్మి, అన్నపూర్ణాదేవి, కుష్మాండదేవిగా అలంకరించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దేవీరోడ్‌లో ఉన్న దేవీమాతను మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక సహస్ర కుంకుమపూజలు చేశారు. కిషన్‌గంజ్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దూది వస్త్రంతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. న్యాల్‌కల్‌రోడ్ లలితాదేవి ఆశ్రమాలయంలో దేవీ మాతను లక్ష గాజులతో అలంకరించారు.

ఆర్మూర్ పట్టణంలోని 2వ వార్డు పరిధిలోని రంగాచారినగర్, చేనేత కాలనీలోని పంచముఖీ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. హౌసింగ్‌బోర్డ్ కాలనీలోని దుర్గామాత ఆలయంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ వినితాపవన్ పూజలు చేశారు. ధర్పల్లి మండలకేంద్రంలోని మండపం వద్ద కుంకుమార్చనల్లో ఎంపీపీ నల్ల సారికాహన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద సర్పంచ్ జక్కం చంద్రకళాబాలకిషన్ పూజలు చేశారు. రుద్రూర్ మండలకేంద్రంలోని చౌడేశ్వరి ఆలయంలో కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్‌లో అమ్మవారి దారు శిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది. గ్రామానికి చెందిన దుర్గామాత భక్తుడు డాకూరి శ్రీనివాస్ తన సొంత ఖర్చుతో తమిళనాడులోని సేలంలో సీమచింత కర్రతో అమ్మవారి దారు శిల్పాన్ని తయారు చేయించారు.



చండీ యాగంలో పాల్గొన్న స్పీకర్ పోచారం దంపతులు

## పొతంగల్‌లో చండీయాగం

■ పాల్గొన్న స్పీకర్ పోచారం దంపతులు

కోటగిరి, అక్టోబర్ 18 : దేవీ శరన్నవరాత్సోవాల్లో భాగంగా పొతంగల్ మండలకేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం చండీయాగం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు యాగం, పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ భక్తులనుద్దేశించి మాట్లాడారు. దుర్గామాత ఆశీస్సులు ఉంటే అన్నీ ఉన్నట్టేనని అన్నారు. 18 సంవత్సరాల నుంచి దుర్గామాత ఉత్సవాలు నిర్వహించడంపై యూత్ ప్రతినిధులను స్పీకర్ అభినందించారు. అనంతరం నిర్వాహకులు స్పీకర్ దంపతులతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డిని సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వర్ని శంకర్, జడ్పీటీసీ శంకర్‌పటేల్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మర్కెల్ గంగాధర్‌పటేల్, శాంతేశ్వర్‌పటేల్, కాశాగౌడ్, గంట్ల విఠల్, మాణిక్ అప్పా, సాదుల రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to Borrower: **Goskula Vinod** S/o Lingaiah, Age 29 Yrs, Occ:Business, R/o H.No.5-15, Madhapur (V) Makloor (M) Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Goskula Kalavathi**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the existing RCC Roofed House with Open Place bearing GP No.5-15 (Assessment No.556) situated at Madhapur Village H/o Makloor Village, Makloor Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Madhapur, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift Settlement Deed Doct No.1889/2020 Dt.05.02.2020 SRO Nizamabad Rural].Total Area 208.88 Sq.Yds or 174.64 Sq.Mtrs RCC Roofed Plinth area 321.62 Sq.fts

**AS BOUNDED BY:** NORTH :House of Gudolla Raju,SOUTH : G.P Road, EAST: Open Place of Goskula David, WEST :G.P Road

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Kurapati Mahitha** W/o K.Praveen Kumar, Aged 35, Occ:Business, R/o H.No.3-5-70, Kotagalli, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Open Plot No.41 measuring 76.66 Sq.Yds or 64.09 Sq.Mtrs being part of and comprised in Sy No.903 of Nizamabad shivar Mandal and District Nizamabad situated at Sai Priya Nagar, Phase 1, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad, Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Document No.1369/2011 Dt.09.03.2011 SRO Nizamabad).

**As bounded by :** North : Land of Vendors, South : Plot No.40 ,East:30'-0" wide road, West: Land of Vendors

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

## కాశీ విశ్వనాథ ఆలయాన్ని దర్శించుకున్న రుద్రాక్షస్వామీజీ

డిచ్‌పల్లి, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న కాశీ విశ్వనాథ ఆలయాన్ని అరుణాచల నిత్య అఖండ జ్యోతిక్షేత్రం వ్యవస్థాపకులు రుద్రాక్ష స్వామీజీ బుధవారం దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం భక్తులకు ప్రవచనాలు చేశారు. విష్ణుమూర్తి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం అరుణాచలంలో ఉందని, జీవితంలో ఒక్కసారైనా తమిళనాడులోని అరుణాచలం గిరిప్రదక్షిణ చేయాలని సూచించారు. ప్రపంచ నలుమూలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి గిరిప్రదక్షిణ చేస్తున్నారని చెప్పారు. అరుణాచలానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకు తమ ఆశ్రమంలో అన్నదానంతో పాటు ఉచిత వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. విరాళాలు సేకరించి అన్నపూర్ణ శాశ్వత భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.



భక్తులకు ప్రవచనాలు చేస్తున్న రుద్రాక్ష స్వామీజీ

## పార్ట్‌టైం జాబ్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటన

**ముందు రూ. వెయ్యి పంపి, రూ.1.25 లక్షలు కాజేసిన వైనం**

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 18 : ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన పార్ట్‌టైం జాబ్ పేరు ప్రకటనను క్లిక్ చేసిన ఓ మహిళ.. రూ.1.25 లక్షలు పోగొట్టుకున్న ఘటన బుధవారం వెలుగుచూసింది. నగరంలోని ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉండే ఓ మహిళ ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పోగొట్టుకోవడంతో సైబర్‌సెల్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. ఓ మహిళ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన పార్ట్‌టైమ్ జాబ్ ప్రకటనపై క్లిక్ చేసింది. వివరాలను నమోదు చేయగా.. తాము పంపిన టెస్ట్ పూర్తి చేస్తే డబ్బులు వస్తాయని వాట్సాప్ నంబర్‌కు మెస్సేజ్ పంపారు. టెలిగ్రాం యాప్ లింక్ పంపగా.. ఆమె అందులో రిజిస్టర్ అయ్యింది. వెంటనే ఆమెకు వెయ్యి రూపాయలు వచ్చాయి. వెయ్యి రూపాయలను విత్‌డ్రా చేసుకునే విధానంపై వాట్సాప్‌లో అడగగా.. వెయ్యి రూపాయలు డిపాజిట్ చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని మెస్సేజ్ పంపారు. దీంతో ఆశపడిన ఆ మహిళ.. వారు పంపిన అకౌంట్ నంబర్‌కు ముందుగా రూ.1,000 ట్రాన్స్‌ఫర్ చేసింది. తర్వాతా రూ. 2 వేలు, రూ. 7 వేలు, రూ. 12 వేలు, రూ. 33 వేలు, రూ.70 వేలు విడుతల వారీగా పంపింది. చివరికి మోసపోయానని గ్రహించి 1930 నంబర్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు.

## ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన

కోటగిరి/ చందూర్/ మోర్తాడ్, అక్టోబర్ 18 : విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్ ద్వారా సులువుగా చెల్లించవచ్చని విద్యుత్ శాఖ నిజామాబాద్ ఎస్ఏవో రాజశేఖర్ అన్నారు. కోటగిరి మండలకేంద్రంలోని పలు వ్యాపారులు, అంగడిబజారులో, చందూర్ మండల కేంద్రంలో వాహనదారులకు ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే విధానంపై అవగాహన కల్పించారు. బిల్లులు చెల్లించేందుకు రావాల్సిన అవసరం లేదని, ఇంటి నుంచే స్మార్ట్ ఫోన్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. ప్రస్తుతం వినియోగదారులు 50 శాతం పైబడి ఆన్‌లైన్‌లోనే బిల్లులు చెల్లిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మిథున్, సలీం, శ్రీధర్‌రెడ్డి, గ్రామస్థాయి విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో ఆర్మూర్ డీఈ నరేశ్ ఆధ్వర్యంలో వినియోగదారులకు ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన కల్పించారు. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎంల ద్వారా ఏవిధంగా చెల్లించాలో అవగాహన కల్పించారు. అనంతరం ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

## రూ.63.40 లక్షల హవాలా సొత్తు స్వాధీనం



హవాల సొమ్మును చూపుతున్న టాస్క్‌ఫోర్స్, పోలీసు అధికారులు

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 18 : నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లాకేంద్రంలో మెరుపు దాడి నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ టీమ్ సీఐలు అజయ్, అంజయ్య, సిబ్బందితో కలిసి త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో ఓ ఇంట్లో దాడి చేశారు. ఈ దాడిలో రూ.63 లక్షల 40 వేల హవాల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మొత్తం నగదును తదుపరి చర్యల కోసం ఏసీపీ కిరణ్‌కుమార్, త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్‌కు అప్పగించామని తెలిపారు. వారి వెంట సిబ్బంది రాములు, అనిల్, భూషణ్, లక్ష్మయ్య ఉన్నారు.